# ప్రభుత్వానికి కండ్లు, చెవులు కలెక్టర్లే



## సీఎం రేవంత్ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

సచివాలయంలో హైదరాబాద్‌లో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళ వారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కలెక్టర్లతో మాట్లాడుతూ కలెక్టర్లు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చారని అయితే వారంతా తెలంగాణ రాష్ట్రాన్ని సొంత రాష్ట్రంగా భావించి పనిచేస్తూ ప్రజలకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయాలు ఉండలన్నారు. ప్రజా ప్రభుత్వంలో పారదర్శకత ప్రజాహిత పాలన అందించాలని సమతూకంగా సంక్షేమం, అభివృద్ధి చేసే బాధ్యత కలక్టర్లదే అన్నారు. ప్రభుత్వానికి కండ్లు, చెవులు కలక్టర్లే అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. అదేవిధంగ ప్రభుత్వ స్కూల్, అసుపత్రిలను పర్యవేక్షించాలని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేసే బాధ్యత కలెక్టర్లదే అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు విశ్వాసం కల్పించాలని సీఎం కోరారు. కలెక్టర్ల సదస్సులో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 17, జూలై 2024 పేజీలు - 8


# గురుకుల పాఠశాలలో విద్యార్థిని అనుమానాస్పద మృతి

**- పాఠశాలను సందర్శించిన అధికారులు - సమగ్ర విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా**





పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న సింగారెడ్డిపాలెం బీసీ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న నూతనకల్ మండలం మాశినపల్లి గ్రామానికి చెందిన కొంపెల్లి సోమయ్య నవ్య దంపతుల కూతురు కొంపెల్లి సరస్వతి (10) మంగళవారం ఉదయం అనుమానాస్పద మృతి చెందింది. ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం సరస్వతి సోమవారం రాత్రి నుండి జ్వరంతో బాధపడుతుంది. దాంతో జిఎన్ఎం జ్యోతి పర్యవేక్షించి మంగళవారం తెల్లవారు జామున జ్వరం ఎక్కువ అవుతుందని స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ ప్రణయ్ వద్దకు వద్దకు తీసుకొని వెళ్ళారు. ఆమెను పరీక్షించిన ఆర్ఎంపీ ప్రణయ్ బాలికను పర్యవేక్షించి ఇంజెక్షన్ వేయటంతో సీరియస్ కావడంతో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి 108 అంబులెన్సులో తరలించగా డ్యూటీ డాక్టరు ఆమెను పరీక్షించి బాలిక అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తమ కుమార్తె మృతిపై పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సిబ్బందిపై అనుమానం ఉన్నట్లు బాలిక తండ్రి సోమయ్య చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా సోమయ్య నవ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు సంతానం.




**పాఠశాలను సందర్శించిన అధికారులు**

సంఘటన స్థలాన్ని డిఎస్పీ రవి, ఆర్డీఓ వేణుమాధవ రావుతో కలిసి సందర్శించారు. మృతికి గల కారణాలను తోటి విద్యార్థులను అడిగి తెలుసుకునేందుకు రాగా మధ్యాహ్న భోజనం సమయం కావడంతో మరల సందర్శిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సురేందర్ రెడ్డి, తహసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఎస్ఐ బాలు నాయక్, సిబ్బంది ఉన్నారు.

**సమగ్ర విచారణ జరపాలి : ధనియాకుల శ్రీకాంత్**

సరస్వతి మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ గురుకులాలు మరణ కేంద్రాలుగా మారుతున్నాయన్నారు. పాఠశాలలో జిఎన్ఎమ్ ఉండగా ప్రైవేటు ఆర్ఎంపి డాక్టర్ దగ్గర చూపించడం ఏంటని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్, అక్కినపల్లి వినయ్, యాతాకుల ప్రవీణ్, వినయ్, అజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో లక్ష్మి అమ్మవారు కొలువై ఉన్న గో పృష్ట దర్శనం



భువనగిరి, మేజర్‌న్యూస్ ః కలియుగ దైవం అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఉదయం 5 గంటలకు వేదపండితులు సుప్రభాత సేవ నిర్వహించారు. సుప్రభాత సేవ అనంతరం అమ్మవారు కొలువై ఉన్న గో పృష్ట దర్శనంను అధిక సంక్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. ఉదయం 7 గంటలకు వేయి నామాలను స్మరిస్తు స్వర్ణగిరుశునికి వేద పండితులు సహస్రనామార్చన నిర్వహించారు.కోరిన కోర్కెలు తీర్చే నిత్య కళ్యాణం మంగళవారం వైభవోత్సవ మండపంలో వేద మంత్రోచ్చారల మధ్య అంగరంగ వైభంగా నిర్వహించారు.స్వర్ణగిరిలో జరుగుతున్న అన్న ప్రసాద వితరణలో భాగంగా మంగళవారం సుమారుగా 3వేల మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. బుదవారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వర్ణగిరిలో లక్ష తులసి సహస్రనామార్చన జరుగుతుందని ఆలయ నిర్వహుకులు తెల్పారు.

# 10వ రోజు అశూరా పురష్కరించుకుని "మాతం "ప్రదర్శన కార్యక్రమము

భువనగిరి మేజర్‌న్యూస్ఃపీర్ల పండుగను పురష్కరించుకుని భువనగిరి షియా ముస్లి సంఘం ఆద్వర్యంలో బుదవారం మొహర్రం 10వ రోజు అశూరా పురష్కరించుకుని మాతం ప్రదర్శనను నిర్వహిస్తున్నట్టు తెల్పారు.ముహమ్మద్ ప్రవక్త మనువడు ఇమాంహుస్సేన్ బలాదానాన్ని స్మరిస్తు మాతం ప్రదర్శన భువనగిరి పట్టణంలో భక్తి శ్రద్దలతో నిర్వహించనున్నట్టు తెల్పారు.ఈ కార్యక్రమము మధ్యాహ్నం జంపఃఖానా గూడెం లోని హజ్రత్ అబ్బాస్ పీర్ల చావడి నుంచి ఖాజీ మోహిల్లా బీబీ కా అలం అశూర్ ఖానా వరకు ,మరల రాత్రి 8 గంటలకు హైద్రాబాద్ చౌరస్తాలోని కార్బలా మైదానం నుంచి దర్గా కమాన్ వద్ద ఉన్న షహజాదే ఖాసిం పీర్ల చావడి వరకు మాతం ప్రదర్శన ఉంటుందని తెల్పారు.ఈ కార్యక్రమములో సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ రజా హుస్సేన్ పాల్గోన్నారు.

# షెడ్యూల్ కులాల చైర్మన్‌ను కలిసిన కట్టెల శివ కుమార్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నగారి ప్రీతం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు కట్టెల శివకుమార్ కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తెలంగాణ రెండవ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్గా నల్గొండ జిల్లా వ్యక్తి రావడం సంతోషమైన విషయం కావున పేద బడుగు బలహీన దళిత వర్గాల ప్రజల అభ్యున్నతికై కృషి చేయాలని ఆయనను విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ రాష్ట్ర కార్యదర్శి తరుణ్ కొండేటి నరేష్ కుమార్ కొండన్న పాల్గొన్నారు.

# వనమహోత్సకార్యక్రమమును విజయవంతం చేయాలి

**– ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి**

భువనగిరి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన వనమహోత్స కార్యక్రమములో భాగంగా భువనగిరిలో భువనగిరి మున్సిపాల్ ఆద్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి అంజనేయులు, కమీషనర్, కౌన్సిలర్ పంగరెక్క స్వామి మొక్కలను నాటినారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం మాటలాడు వనమహోత్సవం వెనుక ఉన్న నినాధం మాతృభూమిని రక్షించడమూ నని తెల్పారు. అందుకే దీనిని వనమహో త్సవం అని అంటారని తెల్పారు.గతంలో డా॥రాజేంద్రప్రసాద్, జవహర్‌లాల్ నెహ్రూ కూడ ఈ వనమహోత్సవంను అనాడే ప్రజలకు వివరించారని తెల్పారు.నేడు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ ఆద్వర్యం లో ఆటవి శాఖ, వివిధ ఏజెన్సిల సహయంతో అనేక రకాల చెట్లను నాటడడం జరిగినదని తెల్పారు.ఈ కార్యక్రమములో వార్డు ప్రజలు, అధికారులు పాల్గోన్నారు.



# మానవ మనుగడకు చెట్లే జీవనాధారం

## – ఎమ్మెల్యే మందుల సామేలు



అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : మానవ మనుగడకు చెట్లే జీవనాధారమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ధర్మారంలో రోడ్డుకు ఇరువైపులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. గ్రామాల్లో రోడ్ల వెంట నాటిన ప్రతి మొక్కను రక్షించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, మండల ప్రత్యేక అధికారి అవిలయ్య, ఎంపీడీవో శంకరయ్య, సింగిల్‌విండో చైర్మన్ నిరంజన్‌రెడ్డి, డీప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీవో ప్రేమలత, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు లింగయ్యయాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్, నాగయ్య, పంచాయతి కార్యదర్శి గిరిబాబు, కాంగ్రెస్ నాయకులు జోజి, నర్సిరెడ్డి, హన్మంతరావు, సాగర్, సురేష్, నరేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బేషరతుగా రైతులకు పంట రుణమాఫీ చేయాలి

## ★ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన బిజెపి నాయకులు



చౌటుప్పల్ మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన రుణమాఫీ హమీని అమలు చేయాలని కోరుతు బిజెపి మండల అధ్యక్షులు చినుకుని మల్లేశం మరియు ఆసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా మంగళవారం బస్టాండ్ దగ్గర రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబోమ్మను దగ్దం చేసారు. అనంతరం మాటలాడుతు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు రూ॥2లక్షల పంట రూణమాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత రుణమాఫీకి అనేక కొర్రిలు పెట్టి,రైతులను మానసిక క్షోభకు గురిచేసినదని తెల్పారు. తెల్లకార్డును ప్రమాణికంగా తీసుకుంటామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని తెల్పారు. రైతులకు ఎలాంటి షరతులు లేకుండ రూ॥2లక్షల పంట రూణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేసారు. రైతుల పక్షాన బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్,మున్సిపాల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్దన్ రెడ్డి,కౌన్సిలర్ ఆలే నాగరాజు,గుజ్జుల సురేందర్‌రెడ్డి,పాలకూరల జంగయ్యగౌడ్,ముత్యాల భూపాల్‌రెడ్డి,ఉడుగు యాదయ్య గౌడ్,ఉడుగు వెంకటేశ్ గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్,కట్ట కృష్ణ,రాధారపు సత్తయ్య,మిరియాల రవి,వనం ధనంజయ్య,కడారి ఐటయ్య,లగోని పాండు గౌడ్,తేలుకుట్ల శ్రీధర్,దిండు భాస్కర్,కంచర్ల వెంకట్‌రెడ్డి,పోలోజు భాస్కర్,కడవేరు పాండు,మునగాల అమరేందర్,పర్ని శ్రీనివాస్‌రెడ్డి,కాయితి ముత్యాలు,వనం సత్యనారాయణ,అమృతం దశరథ,గోశిక నరహరి,తదితరులు పాల్గోన్నారు.

# ఉచిత హామీలను కొంతమందికే కట్టబెడుతున్న కాంగ్రెస్

## సేవాలాల్‌సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్



చివ్వెంల మేజర్ న్యూస్ః ఉచిత హామీలను కొంతమందికే కట్టబెడుతున్న కాంగ్రెస్ పాలన అని సేవాలాల్‌సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్ మండల కకేంద్రంలోని మీడియా సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ ఎలక్షన్ల ముందు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని నొక్కిపలికి ఈ రోజు అధికారంలోకి వచ్చాక ఊసరవెల్లి రంగులు మార్చినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం తన తీరుని వ్యవహరిస్తుంది. ఆ రోజు తెలంగాణ రాష్ట్ర రైతన్నలందరికి రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి ఈ రోజు రేషన్ కార్డు అనే సాకులతో అనేకమంది రేషన్ కార్డు లేని లక్షల పేద రైతులను ఆదుకోలేక వారిని ఇంకా అప్పులో ఊబిలోకి నెట్టేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో ఉన్న రైతాంగం పట్ల ప్రేమ చూపాలి తప్ప ఈ విధంగా కక్ష సాదింపు సరికాదని కేసీఆర్ పాలనలో ఏ విధంగా లక్షరూపాయల రుణమాఫీ జరిగింది యావత్ తెలంగాణకు తెలుసన్నారు. ఆనాడు రుణమాఫీ జరిగిన రైతులందరికి రెండు లక్షల రుణమాఫీ జరిగే విధంగా అధికారులకి సూచనలు ఇవ్వాలని ఆయన తెలియజేశారు.

# తక్షణమే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి

## సిపిఎం పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు



చివ్వెంల మేజర్ న్యూస్ః కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ భిక్షం భవనంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డల సమస్య చాల పెద్ద సమస్యగా మారిందని గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల నుండి రేషన్ కార్డులు జారీ చేయకపోవడం వల్ల లక్షలాది మంది పెళ్లైన దంపతులకు ఏ ప్రభుత్వం పథకం అందక చాలా దయనీయమైన పరిస్థితుల్లో బ్రతుకుతున్నారని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ఇస్తుందని ఎదురుచూస్తున్నారని అయినా నిరాశే మిగిలిందన్నారు. ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు నిమ్మల ప్రభాకర్, కౌన్సిల్ సభ్యులు పెంద్ర కృష్ణ, కిట్టు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు

# ఎండీ ఖదీర్ జన్మదిన వేడుకలు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో మన కార్యాలయం- మనందరి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎండి ఖదీర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని వారు రాజకీయాలలో రాణిస్తూ అందరికి ఆదర్శంగా నిలిచే విధంగా తమ ఆలోచనలు కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీలు రమావత్ జగన్ నాయక్, రాణి రాజు నాయక్, సుమలత భాస్కర్, యువజన కాంగ్రెస్‌మండల అధ్యక్షులు మంగ్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, ఎస్సీ సెల జిల్లా ఉపాధయక్షులు యేకుల సురేష్, ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందుగుల లింగయ్య, చుండూరు వెంకటేశ్వర్లు కొడిదాల వెంకటయ్య పాల్గొన్నారు.

# పారిశుద్య కార్మికులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : సోమవారం నాడు మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పట్టణ పారిశుద్య స్వచ్ఛంద కార్యక్రమం 5వ రోజు పట్టణంలోని వినోబా నగర్ 38వ వార్డులో పాల్గొని పారిశుద్య కార్మికులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా ఈ కార్యక్రమాన్ని ఇంతటి విజయవంతం చేసిన ప్రతి ఒక్క పారిశుద్య కార్మికుడికి మా ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. మీరు ఇలాగే బాధ్యతగా ప్రజలకోసం, మన పట్టణ పరిశుభ్రత కోసం పనిచేస్తే ప్రజలు, మేము ఎల్లప్పుడు మీకు తోడుగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# రోడ్డు ఆక్రమించిన వారి పై చర్యలు తీసుకోవాలని వినితి

అనంతగిరి,మేజర్‌న్యూస్:మండలం లోని కొత్త గూడేం లొ రైతుల పొలాలకు వెళ్ళే దారిని గ్రామానికి చెందిన చేకూరి ప్రసాద్,కోటయ్యు లు ఆక్రమించారని గ్రామనికి చెందిన పలువురు రైతులు అనంతగిరి తహసిల్దార్ కార్యాలయం లొ వినతి పత్రం అందజేసారు. కొత్త గూడేం నుండి కట్టు కాసారం వెళ్ళే దారి లొ పూర్వ నుండి ఉన్న ఈ రోడ్డు ను వారు ఆక్రమించారని రెవిన్యూ అధికారులు పరిశీలించి ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



# కొండమల్లేపల్లి మండలంలో పలు తండాల్లో నాటుసారా ధ్వంసం



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్‌: రామునిగుండ్ల తండ, గణ్య నాయక్ తండాల్లో ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాడులు చేసి 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగింది. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు మల్లేష్ వీర బాబు, ఎక్సైజ్ సిబ్బంది పోకల స్వామి, శీనయ్య, వేణుగోపాల్ రెడ్డి, నాంపల్లి కృష్ణ, నాగరాజు, శేఖ ర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి అదృశ్యం



నిడమనూర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని మార్ల గడ్డ తండాకు చెందిన సభావత్ నరేందర్(28) అదృశ్యమయ్యాడు. నిడమనూర్ ఎస్సై గోపాలరావు వివరాల ప్రకారం త్రిపురారం మండలం డొంక తండ గ్రామానికి చెందిన ధనావత్ నందినితో నరేందర్‌కు మూడు నెలల క్రితం వివాహం జరిగింది. వారు రెండు నెలలుగా హైదరాబాదులో ఉన్నారు. భార్య భర్తల మద్య చిన్నపాటి తగాదాలు రాగా నరేందర్ నెల రోజుల కింద మార్లగడ్డ తండాకి వచ్చి ఇంటి వద్దనే ఉంటున్నాడు. శనివారం 13 వ తేదిన ఉదయం పది గంటల సమయంలో నరేందర్ తన యాక్టీవా స్కూటీ మీద వెళ్లి తిరిగా రాలేదు. చుట్టుపక్కల, బంధువుల దగ్గర వెతికిన ఆచూకీ లేదు. ఇతనికి చిన్నప్పుడు తల్లిదండ్రులు చనిపోయారు. పెదనాన్న సభావత్ మంగ్ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చెట్ల వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించాలి

## – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెపట్టిన వనమహోత్స కార్యక్రమమును మంగళవారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమమునుకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి డిగ్రి మరియు పీజీ కళాశాల రాష్ట్ర అధ్యక్షులు డా॥బొజ్జ సూర్యనారాయణరెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెల్పారు. అనంతరం ఎమ్మెల్యేతో మరియు భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లతో కలసి చెట్లను నాటినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాటలాడుతు చెట్లను నాటడంతో పర్యావరణంను రక్షించినవారమౌతామని, అందుకే ప్రతి ఒక్కరు ఒక చెట్టును నాటి దానిని పరిరక్షించాల్సిన భాధ్య కలదని తెల్పారు. విద్యార్థులకు చెట్ల ప్రాముఖ్యతను వివరించాలని తెల్పారు. విద్యార్థు అప్పుడే తమ పాఠశాలలో,ఇండ్లలో చెట్లు నాడుతారని తెల్పారు. ఈ కార్యక్రమములో ట్రస్మా యాదాద్రి జిల్లా అధ్యక్షులు డా॥ పగిడాల జలంధర్‌రెడ్డి ,డిసిసి డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్,భువనగిరి పట్టణ కాంగ్రేస్ మాజీ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### "ఆరు గ్యారంటి "పథకాలను చూపి


# ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రేస్

## – పాశం భాస్కర్



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃభారతీచ జనతా పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆద్వర్యంలో మంగళవారం భువనగిరి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బోమ్మను దహనం చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాటలాడుతు తెలంగాణ రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే రైతులకు రూ॥2లక్షల పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పి నేడు మీనవేసాలు లెక్కపెడుతురైతులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రైతు రుణమాఫీపై ప్రజల అభిప్రాయం తీసుకుంటున్నామని చెప్పడం,ఇచ్చిన ఆరు గ్యారంటి పథకాల అమలులో జాప్యం చేయడం జరుగుతుందని అన్నారు. మొదట చెప్పిన విధంగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా,ఎలాంటి షరతులు లేకుండ రూ॥2లక్షల పంట రుణమాఫీ చేయాలని అన్నారు. లేనిచో బిజెపి అధ్వర్యంలో రైతులతో కలసి ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్‌రెడ్డి,మున్సిపాల్ వైస్ చైర్మన్ మాయ దశరథ,జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్‌రెడ్డి,పట్నం కపిల్,జిల్లా ప్రదాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,జిల్లా అధికార ప్రతినిధులు నీలం రమేష్,కొళ్ల భిక్షపతి,నరాల శ్రీనివాస్,పట్టణ ప్రదాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి,వల్లంశెట్టి నగేష్,యాంజల మల్లిక,యాట వెంకటేశ్ తదితరులు పాల్గోన్నారు.

# పంచాయితీ కార్యదర్శిని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్


GOVERNMENT OF TELANGANA
PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR (Pt.Wing), NALGONDA
PRESENT: SRI. C. NARAYANA REDDY, I.A.S.
Dated: 12.07.2024
ORDER:
for COLLECTOR (Pt.Wing)
NALGONDA

చండూర్ మేజర్ న్యూస్‌ః చండూరు మండలంలో పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శి అంబటి సైదులను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన గతంలో చండూరు గ్రామ పంచాయితీగా ఉన్నప్పుడు కార్యదర్శిగా పనిచేశారు. అయితే కొందరు జర్నలిస్టులకు ఇటీవల కాలంలో పాత తేదిల మీద తప్పుడు య రా జ వ రా న య ధృవీకరణ పత్రాలు జారీ చేవారు. రైతు సేవా సహకారం సంఘం డైరెక్టర్ కట్ట భిక్షం ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. డిఎల్పి విచారణ నివేదికను కలెక్టరుకు సమర్పించారు. దీనితో కార్యదర్శి సైదులను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. తప్పుడు ధృవీకరణ పత్రాలతో సదరు జర్నలిస్టులు చేసుకున్న ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లను చండూరు ఆర్డీవో హోల్డింగ్‌లో పెట్టించారు. లక్షల రూపాయల విలువ చేసే ప్లాట్‌లను వెంటనే మున్సిపాలిటీ వారు స్వాధీన పరచుకొని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలని, అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ కట్ట భిక్షం డిమాండ్ చేశారు. ఇది ఇలా ఉండగా ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌ల బాగోతంపై ఉన్నత అధికారుల ద్వారా విచారణ చేయించాలని స్థానికులు డిమాండ్ చేశారు.

# ఓపెన్ జిమ్, విద్యుత్ దీపాలు, క్రీడాకారులకు ట్రాక్ ఏర్పాటు చేయాలి



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃఓపెన్ జిమ్,విద్యుత్ దీపాలు,క్రీడాకారులకు ట్రాక్ ఏర్పాటు చేయాలని కొరుతు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రంను వాకర్స్ మరియు క్రీడాకారులు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వసతులు కల్పించాలని కోరారు. అలాగే మరుగుదోడ్లు,కూలగొట్టిన ప్రహరి గోడలు తిరిగి నిర్మించాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ముందుగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి విడతల వారిగా వసతులను కల్పిస్తానని హమి ఇచ్చారు. ఈ కార్యక్రమములో తంగెళ్లపల్లి రవి కుమార్,బర్రె జహంగీర్,పిట్టల బాలరాజు,సందిల్ల బాలరాజు,నీలం రమేష్,సామల భాస్కర్,కుక్కదువు సోమయ్య,వడిచర్ల కృష్ణ యాదవ్,దేవరకొండ నరసింహ చారి,చిన్నగిరి బలరాం,కృష్ణంరాజు పాల్గోన్నారు.

# జాలుతండలో రేషన్ షాప్ సీజ్

## పిడియస్ బియ్యం కొన్న- అమ్మిన నేరమే

## డీలర్ తొలగింపు- రేసన్ కార్డు రద్దు

## సివిల్ సప్లాయి అధికారి శ్రీనివాస్ గౌడ్



డిండి,మేజర్‌న్యూస్; మండల పరదిలోని తాలుతండ గ్రామంలో ప్రభుత్వ రేషన్ శ్యాప్ డీలర్ ఆక్రమాలకు పాలుపడుతున్నడని, వినియోగదారులకు సరైన సేవలు అందించడం లేదని మంగళవారం దేవరకొండ సివిల సప్లాయి అధికారి శ్రీనివాస గౌడ్ గ్రామస్తుల సమక్ష్యంలో ఆకస్మికంగా తనిఖి నిర్వహించి శ్యాప్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేస్తు, డీలర్ రామావత్ రాంలాల్ వినియోగదారులకు సరైన సేవలు అందించడం లేదని ముఖ్యంగా గ్రామంలో అందుబాటులో వుండడం లేదని , వినియోగదారులు పక్కా గ్రామానికి వెల్లి రేషన్ బియ్యం పోందుతున్నారని పిర్యాదులు రావడంతో ఆకస్మికంగా తనికి నర్వహించగా నిల్వ వుండాల్సిన రేషన్ కంటే దాదాపుగా 70 క్వీంటాల్ల బియ్యం తక్కువగా వున్నందున అతనిపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల పరదిలోని వినియోగదారులందరు రేషన్ బియ్యం వినియోగించేవారే తీసుకోవాలని , కాని ,తీసుకుని డిలర్‌కు గాని మరే ఇతరులకు గాని అమ్మవద్దని ఆలా చేసినచో కొన్న డీలర్ తోలగింపుతో పాటు అమ్మిన వినిమోగదారుని రేషన్ కార్డు రద్దు చేయబడుతుందని హెచ్చరించారు. రేషన్ వినియోగదారులు ప్రభుత్వ దానాన్ని దుర్వరనియోగం చేయకుండా సక్రమంగా వినియోగంచుకోవాలని కోరారు. ఆక్రమాలకు పాలుపడితే పిర్యాదులు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజి ఎమ్‌పిపి వెంకట్రామ్ తదితరులున్నారు.

సూర్య



### అంగన్వాడీ సెంటర్లో

# అమ్మమాట – అంగన్‌వాడీ బాట

## ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మంగళవారం కొండమల్లేపల్లి సెక్టార్లో కొండమల్లేపల్లి గ్రామం అంగన్వాడీ సెంటర్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ ఆధ్వర్యంలో అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం 15 నుండి 20వ తారీఖు వరకు అన్ని సెంటర్లలో నిర్వహిస్తామని, ఈ కార్యక్రమం ఉద్దేశం అంగన్వాడీ సెంటర్లలో పిల్లల సంఖ్యను పెంచుక కొరకు అని తెలిపారు. రెండు సంవత్సరాలు దాటిన పిల్లవాడిని అంగన్వాడీలో చేర్పించాలని, బుక్స్, యూనిఫాం, ఆట వస్తువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పిల్లలకు కావాల్సిన పౌష్టికాహారం గుడ్డు, పప్పుతో కూడిన ఒక పూట భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యకర్మంలో అంగన్వాడీ టీచర్లు కె. శోభ, బి.జ్యోతి, సి.హెచ్ మాణిక్యమ్మ, వి.వెంకటమ్మ, మేరీ, సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

**అడ్డగూడూరు :** అంగన్వాడీ కేద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అంగన్వాడి



సూపర్‌వైజర్ మధురమ్మ కోరారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని డి.రేపాకలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి రెండు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల్ని గుర్తించి అంగన్వాడి కేంద్రంలో పేర్లు నమోదు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రజిని, లక్ష్మమ్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

**పాలకవీడే :** మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో అంగన్వాడీ 1,2 కేంద్రాల



ఆధ్వర్యంలో జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ ఆదేశాల మేకు అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు కందగట్ల ప్రేమలత, దేవరకొండ జానకమ్మలు మాట్లాడుతూ 3-6 సంవత్సరాలకు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ విద్యను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని పిల్లలందరిని అంగన్వాడీలో చేర్పించాలనాన్రు. అంగన్వాడీల్లో పూర్వ గణిత భావనలు, ఆటాపాటలతో మేధో వికాసం, శారీరక అభివృద్ధి మానసిక వికాసంతో కండరాల అభివృద్ధి చిన్నారుల బరువుల పెరుగుదల అంగన్వాడీ టీచర్ల పర్యవేక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కందగట్ల ప్రేమలత, దేవరకొండ జానకమ్మతో పాటు గ్రామ పంచాయితీ కార్యదర్శి ఉప్పెల్లి బాలు, ఆశా కార్యకర్త నాగ సుకన్య, సంఘ బంధ నాయకురాలు కందగట్ల భానుమతి, దేవరకొండ మరియమ్మ, రామినేని కనకమ్మ, వివివో సుందరి నాగమణి, తల్లులు భోగాల పద్మ, షేక్ మైబు కోన సంధ్య మట్టమ్మ వసంత పాల్గొన్నారు.

**గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో అమ్మ మాట అంగన్వాడీ



బడిబాట కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ ఎల్లావుల మంగమ్మ పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు చిన్న పిల్లలకు అంగన్వాడీకి పంపించాలని ప్రభుత్వం ఇస్తున్న పోషక విలువలు న్యూట్రీషన్, గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయోగపడుతందని, ప్రభుత్వం ఇచ్చే అతి విలువైన పోషకాలను పేద ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ సుధీర్, అంగన్వాడీ ఆయా దుర్గ గ్రామ పెద్దలు కేతా శ్రీను, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**శాలిగౌరారం :** రెండున్నర ఏండ్లు దాటిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో



చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భవాని అన్నారు. అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎన్జీ కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఇందిరా, నీలిమ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**భువనగిరి :** ఈనెల 15వ తేది నుండి 20వ తేది వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు పరుస్తున్న "అమ్మ మాట–అంగన్వాడి బాట" కార్యక్రమమును నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమములో భాగంగా భువనగిరి పట్టణంలోని అర్బన్ వన్ సెక్టార్‌లో ఆర్బినగర్ అంగన్వాడి కేంద్రాలు చిన్నారులతో కలసి ర్యాలి నిర్వహించారు. ఈ సందర్బంగా అంగన్వాడి టీచర్ టింగర్ పద్మ మాటలాడుతు అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులను నమోదు చేయించాలని చిన్నారు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు అటపాటలతో పాటు, కథలు,కబుర్లు, సృజన్మాతక కార్యక్రమములు ఉంటాయని తెల్పారు. చిన్నారుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని,6 సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, గర్బవతులు, బాలింతలు, 3నుండి 6సంవత్సరాలలోపు చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించుచున్న పౌష్టికాహరంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ర్యాలీలో చిన్నారులతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గోన్నారు.

# ఐఐటి బాసరకి ఎంపికయిన ఆదర్శ విద్యార్థిని

నిడమనూర్ మేజర్ న్యూస్ః మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2023-24 సంవత్సరానికి గాను పదవ తర గతి పూర్తి చేసుకున్న చిమట మనుశ్రీ నేడు ప్రకటించిన ఫలితాలలో బాసర ఐఐటిలో సీటు సాధించింది. ఈ సందర్భంగా చిమట మనుశ్రీని పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత ఇతర అధ్యాపకులు అభినందించారు.



# ఘనంగా కోమటిరెడ్డి సంకీర్త రెడ్డి జన్మదిన వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనయుడు యువ నాయకులు కోమటిరెడ్డి సంకీర్త రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు పట్టణ అధ్యక్షులు సాగర్ల లింగస్వామి, మాజీ సర్పంచులు నడ్డంపల్లి యాదగిరి, నకరికంటి యాదయ్య, పంతంగి స్వామి, జాజుల సత్యనారాయణ, మేడి యాదయ్య, వనం యాదయ్య, మాధగోని రాజేష్, పందుల భాస్కర్, ఎండి అన్వర్, భీమన గొని స్వామి, మాధగోని దేవలోకం, కాటం వెంకన్న, బీసం గంగరాజు, బొల్లంమహేష్, ఈర్ల లింగస్వామి, జిట్టగోని సైదులు, తీగల స్వామి, ఈద పవన్, దోటి వెంకన్న, దాసరి గోవర్ధన్, బేరి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

### పనులు ప్రారంబమై 5 సంవత్సరాలు అవుతున్న

# పూర్తికాని మీని ట్యాంక్ బండ్

### – మాయ కృష్ణ



భువనగిరి మేజర్‌న్యూస్ఃగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో భువనగిరి పెద్ద చెరువును మీని ట్యాంక్ బండ్‌గా మారుతామని చెప్పి పనులు ప్రారంబించి,నేటికి పూర్తి చేయలేదని సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. ఈ పందర్బంగా సిపిఎం పట్టణ శాఖ ఆద్వర్యంలో భువనగిరి పెద్ద చెనువు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి మాటలాడుతు అధికారుల నిర్లక్ష్యం,కాంట్రాక్టల అలసత్వంతో మీని ట్యాంక్ బండ్ పనులు నత్తనడకన జరుగుతున్నాయని ఆరోపించారు. కొద్ది పాటి వర్షాలకే మట్టికొట్టుకు పోవడం,ప్రక్కనున్న వెంచర్లలోకి నీరు రావడం,ఇండ్లలోకి కూడ నీరు రావడం జరిగినదని తెల్పారు. ఇకనైన కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవ తీసుకుని త్వరగా పనులు జరిగేటట్టు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమములో కమీటి నాయకులు బందెల ఎల్లయ్య,వల్దాస్ అంజయ్య,చింతల శివ,ఈర్ల రాహుల్ ,కార్తీక్,సంతోష్ పాల్గోన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన బుడిగే రేణుక పెంటయ్య గౌడ్



రాజాపేట మేజర్ న్యూస్ః మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తుంగ శ్రీను కుటుంబ సభ్యులను మంగళవారం తాజా మాజీ ఎంపిటిసి బుడిగె రేణుక పెంటయ్య గౌడ్ పరమార్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కలకుంట్ల పోషయ్య, సంపత్, కటకం గణేష్, శివ, గోలి కిరణ్, బందేల బలరాజ్, చెవుల పాండు, గొర్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, రైతు కమిటీ కోఆర్డినేటర్, మాజీ సర్పంచ్ పులుసు మంజుల భర్త పులుసు వెంకన్న ఇటీవల మృతి చెందగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, మాజీ సర్పంచులు కొంపెల్లి రామ్ రెడ్డి, చూడి లింగారెడ్డి, కొచ్చర్ల బాబు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భిక్కి బుచ్చయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పులుసు లింగ మల్లయ్య, నాయకులు మహేశ్వరం మల్లికార్జున్, బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయ్ కుమార్, గాడుదుల లింగరాజు, కొమ్మనబోయిన అనిల్ కుమార్, రేసు వెంకటేశ్వర్లు, ఇమ్మారెడ్డి సంజీవరెడ్డి, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి అభిషేకం నిర్వహిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చ నలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగేశ్వరుడిని కొలిచి చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 12,96,532.

# మిర్యాలగూడ కోర్టు ఏజీపీగా కంచు కొమ్ముల శ్రీనివాస్



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః అడవిదేవులపల్లి మండలానికి చెందిన న్యాయవాది కంచుకొమ్ముల శ్రీనివాస్ మిర్యాలగూడ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రత్యేక న్యాయవాదిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని నా యొక్క నియామకానికి సహకరించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జావీద్ మృతి బాధాకరం

## ఎమ్మెల్సీ కోటిరెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం, హాజరిగూడెం గ్రామంలో గ్రామ వాస్తవ్యులు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, పిట్టలగూడెం మైనార్టీ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నిన్న సాయంత్రం గుండెపోటుతో మరణించటం జరిగింది. ఈరోజు వారి నివాసంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి,ఘన నివాళులు అర్పించిన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి, షేక్ జావీద్ మృతి చాలా బాధాకరం అని, ఒక క్రమ శిక్షణా గల క్రీడాకారుడిగా గుర్తింపు పొందిన జావీద్ క్రీడా రంగానికి తీరని లోటు అని అన్నారు.వారి మృతి పట్ల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఎమ్మెల్సీతో పాటు. ఈ కార్యక్రమంలో అనుముల మండల మాజీ ఎంపీపీ సుమతి పురుషోత్తం, జిల్లా కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు వర్ర వెంకట్ రెడ్డి, హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దొరేపల్లి వెంకటేశ్వర్లు,హాజరి గూడెం మాజీ సర్పంచ్ వద్ది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ జలీల్,మాజీ సర్పంచ్ కున్ రెడ్డి అబ్బి రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్,షరీఫ్ సార్,గుంటక మధుసూధన్ రెడ్డి, సి.కె యూత్ అధ్యక్షులు బండి రమేష్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మద్ది మడుగు మార్క్,రావుల పాటి ఎల్లయ్య,కొట్టల శ్రీను, బద్రి, ఉద్యమ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుల మత భేదాలు లేకుండా మొహరం పండుగను విజయవంతం చేయండి

## - బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పగిల్ల సతీష్



మునుగోడు, మేజర్ న్యూస్ : కుల మత భేదాలు లేకుండా మొహరం పండుగను విజయవంతం చేయండి అని బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పగిల్ల సతీష్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం చల్మెడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీర్ల దేవుళ్ళ ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ప్రశాంతంగా ఉండాలి అని ఆకాంక్షించారు. ప్రతి లాగ ఈ సంవత్సరము కూడ చల్మెడ గ్రామంలో పీర్ల దేవుళ్ళను అంగరంగ వైభవంగా తయారు చేసుకొని మొహరం పండుగ వేడుకలను నిర్వహించుకుంటామన్నారు. కులమతాలకు అతితంగా గ్రామ ప్రజలు మంగళవారం సాయంత్రం నుండి రాత్రి నుండి బుధవారం వరకు జరుపుకుంటాం అన్నారు.ప్రతి ఇంటిలో పండుగ వాతావరణంలో సందడిగా బంధుమిత్రులను అందరిని పిలిపించుకొని ఘనంగా మొహరం పండుగ నిర్వహించుకుంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం మండలంలోనే అత్యంత వైభవంగా చల్మెడ గ్రామంలో పీర్ల దేవుళ్ళని మంచిగా అలంకరించి ఊరేగిస్తామన్నారు.మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి చాలా మంది చూడడానికి తండోపతండాలుగా యువకులు, విద్యార్థులు వస్తూ ఉంటారనీ తెలిపారు. ఈ సంవత్సరం కూడా మంగళవారం సాయంత్రం 6 గంటల పీర్ల దేవుళ్ళ ఊరేగింపును మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దర్గాకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి విజయవంతం చేయగలరని కోరారు.

# వైద్య సేవలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కుంభం



భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎరియా ఆసుపత్రికి ఆప్టిమస్‌డ్రగ్స్‌ప్రై.లి వారి సహకారంతో వైద్య పరికరాలను అందజేసే కార్యక్రమములో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగుల దగ్గరకు పోయి ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గంగోరిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా సేవలందించి పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు గ్రామస్తులు మంగళవారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదివిన విద్యార్థినీ విద్యార్థులకు మంచిగా క్రమశిక్షణ తో కూడిన విద్యను అందించారని సేవలను కొనియాడారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు, ఉపాధ్యాయులు బత్తిని భాస్కర్ గౌడ్‌లను గ్రామస్తులు శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగయ్య, మాజీ సర్పంచ్ పానుగంటి పారిజాత, అంగన్వాడీ టీచర్ మంజుల, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోపగాని పాపయ్య, లావణ్య, శవగోని మహేష్,జనగాం జగతయ్య జనగాం సతీష్, జనగాం శ్రీకాంత్, రమేష్, చందు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దండు యాదయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని కోరటీకల్ గ్రామానికి చెందిన దండు యాదయ్య నియమితులయ్యారు. మంగళవారం దళిత సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల పరమేష్ నియమక పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా దండు యాదయ్య మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేస్తు దళితుల పక్షాన సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.నా ఎన్నికకు సహకరించిన సంఘం నాయకులకు, అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోయపర్తి మల్లేష్, మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ సునీల్ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ మేజర్ న్యూస్ః పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మల్ అల్లంపల్లి నర్సింహ్మా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, నాయిని మాధవరెడిడ, మాజీ ఎంపీపీ జాని యాదవ్, పట్టణ కౌన్సిలర్ భూదేవి సైదులు, సిరాందాస్ కృష్ణయ్య, పాపా నాయక్ పాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని దిగ్విజయం చేయండి

## ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ మేజర్న్యూస్ : దేవరకొండ పట్టణంలోని జూనియర్ బాలుర కళాశాల ఆవరణలో మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేసిన హరితవన మహోత్సవ కార్యక్రమంలో ఎంపీ కుందూరు రఘువీర్రెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్ మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్. ఈ సందర్భంగా మాట్లాడుతూ హరితవనాలు ఎంతో అవసర మని, వనాలను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలను భాగస్వా మ్యం చేయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో అధిక మొత్తంలో మొక్కలు నాటడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అనురాగ్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

అనంతగిరి, మేజర్న్యూస్:మండల కేంద్రం లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్బంగా హైదరాబాద్ కు చెందిన గోల్డ్మెన్సాచ్ కంపెనీ వైస్ ఛైర్మన్ పి హర్ష ముఖ్య అథిధిగా హాజరై ప్రతి విద్యార్ధి లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు.సృజనాత్మక ఆలోచనల తో పేరు సాధించాలన్నారు.కళాశాల ప్రిన్సిపల్ టి.సురేష్ కుమార్ మాట్లాడుతు కళాశాల యాకమాన్యం కల్పిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు,ఈ సంధర్బంగా ప్రతి ఎడాది స్వర్గీయ పల్లా రాఘువ రెడ్డి మెమోరియల్ స్వర్ణ పథకం,నగదు బహుమతి ని ఈఎడాది కంప్యూటర్ విభాగానికి చెందిన జమ్ముల రిషితకు అందజేసారు.కళాశాల వైస్ ఛైర్మన్ జైపాల్ రెడ్డి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎంవి శివ ప్రసాద్ రెడ్డి స్వర్ణ పథకం విజేత ను ఇత విద్యార్ధులను అభినందించారు.కళాశాల విభాగాధిపతి సిఇఓ డాక్టర్ నాగపవన్ ఈకార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈకార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు సిబ్బంది ఉన్నారు.




# రుణమాఫీ జీవోను రైతుల రుణమాఫీకి ప్రయోజనకరంగా సవరించాలి

## – మాటూరి బాలరాజు



భువనగిరి, మేజర్న్యూస్ఃరైతు రుణమాఫీ జీవోను రైతుల రుణమాఫీకి ప్రయోజన కరంగా సవరించాలని తెలంగాణ రైతు సంఘం యాదాద్రిభువనగిరి జిల్లా ప్రదాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.567 తేది 15.07.2024 ప్రకారం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో గల అంశాలను సవరించి రూ॥2లక్షల రుణం పొందిన రైతులకు లబ్ది కలుగునట్టు సవరించాల్సిందిగా కోరారు.

# శుద్దబోయిన శ్రీను పార్థీవదేహానికి నివాళులర్పించిన శంకర్ నాయక్



దామరచర్ల మేజర్ న్యూస్ః మంగళవారం మండలంలోని తాళ్ల వీరప్ప గూడెంకి చెందిన శుద్దబోయిన శ్రీను అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలసుకొని వారి పార్థీవ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని ఓదార్చిన డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, రాయి కింది చిన కోటయ్య, పెండెం వీరబాబు, రాయి కొంది గురుమూర్తి, బూర నాగేశ్వరరావు, బెల్లంకొండ శ్రీను, లక్ష్మయ్య, చంద్రశేఖర్, మీడియా జిల్లా కోఆర్డినేటర్ మొహమ్మద్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేయాలి

## 24 గంటల వైద్య సేవలను అందించాలి



వలిగొండ మేజర్ న్యూస్ః సీపీఎం పోరు బాటలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ మండల కేంద్రమైన వలిగొండ పట్టణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో ముగ్గురు మెడికల్ ఆఫీసర్లు అవసరం ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని ఖాళీగా ఉన్న రెండు పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఇతర పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా నిర్మించిన భవనంలో ప్రభుత్వం వెంటనే అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, సీపీఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సీపీఎం నాయకులు రాధారపు మల్లేశం, వేముల లక్ష్మయ్య, దేశపాక యాదయ్య, పోలేపాక గణేష్, స్థానికులు ఎదురుగట్ల యాదగిరి, పోలేపాక శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 96వ భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి వ్యవస్థాపక దినోత్సవం



గరిడేపల్లి మేజర్ న్యూస్ః కృషి విజ్ఞాణ కేంద్రం గడ్డిపల్లిలో 96వ ఎసీఎఆర్ వ్యవస్థాపక, సాంకేతిక దినోత్సవం నిర్వహించినట్లు కేవీకే శాస్త్రవేత్త సి.హెచ్. నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవ డిస్ట్రిక్ కోర్టు జడ్జి నల్గొండ జిల్లా ఎం. నాగరాజు మాట్లాడుతూ కేవికే సువలు జిల్లా రైతాంగానికి చాలా అవసర మని, రైతులు ఎసీఎఆర్ ద్వారా ఎప్పటికప్పుడు కొత్త వంగడాలు, సాంకేతికత రైతులకు ఇవక ఎక్కువ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవస్థాపక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జులై 16న జరుపుకుంటుందని ఈ ఏడాది నుంచి ఫౌండేషన్ అండ్ టెక్నాలజీ డేగా పాటించాలని ఎసీఎఆర్ నిర్ణయించిందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తి, నాణ్యత, రైతుల ఆదాయాన్ని పెంచడానికి ఐసీఎఆర్ కృషి చేస్తుందన్నారు. వివిధ వరి విత్తనాలు, కూరగాయాల నారు, పండ్ల మొక్కలు, వర్మి కంపోస్ట్, తదితరాలను ప్రదర్శనకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్, ఎ. కిరణ్, డా. టి. మాధురి, కెవికె ఆఫీస్ సిబ్బంది ఏ. నరేష్, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో

# ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలి

## వేములనాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు

వలిగొండ మేజర్ న్యూస్ః ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్కి ఎస్ఎఫ్ఐ మండల కమిటీ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేములనాగరాజు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల సంక్షేమ వసతి గృహంలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలన్నారు. విద్యార్థుల పట్ల పర్యవేక్షణ లోపంగా వ్యవహరిస్తున్న ఎస్ఓను సస్పెండ్ చేయాలన్నారు. అదేవిధంగా హాస్టల్లో మౌళిక సమస్యల పరిష్కారం చేయాలన్నారు. ఈ సమస్యలను ఎస్ఎఫ్ఐ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా కలెక్టర్ స్పందించి ఈ సమస్యలను త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బుగ్గ ఉదయ్ కిరణ్, మండల నాయకులు వేముల కొండ వంశీ నరేందర్, ఫర్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## పొట్టిమర్రి కట్టు కాలువను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజాపేట మేజర్ న్యూస్ః మండలంలోని పొట్టిమర్రి వద్ద కట్టు కాలువను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రైతుల విజ్ఞప్తి మేరకు మంగళవారం పరిశీలించారు. యాదగిరిగుట్ట, రాజాపేట మండలాల మధ్య ఉన్నటువంటి కట్టు కాలువ మట్టితో పూడ్చుకోవడంతో నీరు రావడం లేదని కల్వాపల్లి వాగులో చెక్ డ్యామ్ వద్ద కల్వర్టు నిర్మాణం చేసి ఒక గేట్ పెట్టడం ద్వారా వెళ్తున్న నీటిని మళ్లించడం ద్వారా మూడు గ్రామాల చెరువులు నుండి రైతులకు లాభదాయకం ఉంటుందని, మరమ్మతులు చేయాలని రైతులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కోరగా వెంటనే స్పందించి ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, పది రోజుల్లో కాలువ పనిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, యాదగిరి గుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, సాదువెల్లి మాజీ ఎంపీటీసీ ఎడ్ల రామ్ రెడ్డి, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికి

# 2లక్షల రుణమాఫి చేయాలి

### రైతు సమన్వయ సమితి మాజీ మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులం దరికి 2లక్షల రుణమాఫీ చేయాలని రైతు సమన్వయ సమితి మాజీ మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలపరిమితి, రేషన్కార్డు కొన్ని నిబంధనలు పెట్టడం వలన రైతులకు అన్యాయం జరు గుతుందని ఏ స్కీం ద్వారా రుణం తీసుకున్న ఎప్పటి నుండి బ్యాంక్లో రుణం ఉన్న రైతులందరికీ కూడా తప్పనిసరిగా 2లక్షల రుణమాఫి చేయాలని వారు కోరారు.రైతులు ఇప్పటికే అప్పులు తెచ్చి నాటులు వేశారని,రైతు భరోసా,రైతు రుణమాఫీ మీద రైతులు కొండత ఆశలు పెట్టుకున్నారని తక్షణమే రైతు భరోసా వేయడంతో పాటు షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశాను.అదేవిధంగా రైతులతో సమానంగా కౌలు రైతులను ఆదుకుంటామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా వారిని కూడా అన్ని విధాలుగా ఆదుకోవాలని బొక్క జైపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# పూలతో ఘన స్వాగతం పలికిన కేజీబీవీ పాఠశాల విద్యార్థులు



నేరేడుగొమ్ము మేజర్ న్యూస్ః దేవరకొండ నియోజకవర్గంలోని నేరేడుగొమ్ము మండల కేంద్రంలో నూతనంగా 3 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించిన కస్తుర్బా గాంధీ బాలికల పాఠశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి కస్తుర్బా గాంధీ బాలికల పాఠశాలను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 15 రోజుల్లో పాఠశాల విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పిస్తానని అన్నారు. తనను పార్లమెంట్ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిపించారని, అందుకు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్తో కలసి దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో ఒక ప్రతిష్టాత్మకమైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం అని గత పాలకుల వలన 10 సంవత్సరాలు వెనుకబడిందని విమర్శించారు. ఈ ప్రజా తెలంగాణలో దేవరకొండ నియోజకవర్గం ఈ నల్లమల ప్రాంతం విద్యా, వైద్యం, ఉపాధి, ఇరిగేషన్ రంగాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి నేను కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సామ్య నాయక్, కేజీబీవీ ఎస్ఓ, కేజీబీవీ సిబ్బంది, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి బాలు నాయక్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణయ్య, పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపిటిసి గిరి యాదయ్య, యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాప నాయక్, యూనుస్, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాల వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



### ఎస్సై రమేష్

బీబీనగర్, మేజర్,న్యూస్ః బీబీనగర్ మండలంలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీబీనగర్ ఎస్సై రమేష్ మంగళవారం తెలిపారు.తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేసుకొని దొంగతనాలు చేస్తున్నారని తెలిపారు. మండల కేంద్రంలో వరుసగా రెండు చోట్లు దొంగతనాలు జరిగాయని ఆయన అన్నారు.అవి కూడా తాళం వేసి వేరే ఊరెళ్ళిన్నప్పుడు తెలివిగా దొంగలు రెక్కీ చేసి తాళం పడలగొట్టి దొపిడికి పాల్పడారని అన్నారు.మండలకేంద్రంలో కాసం నందిని ఇంటిలో చోరికి పాల్పడిన ఎలాంటి వస్తువులు పోలేదు.అదేవిధంగా మండల పరిధి రంగపురం గ్రామంలో చెలిమల యాదిరెడ్డి దైవ దర్శనం కోసం విజయవాడ వెళ్లగా ఇంటిలో ఎవ్వరు లేరని తెలిసి ఇంటి తాళం పడ లగొట్టి విలువైన బంగారు ఆభరణం దొంగలించారని తెలిపారు.కావున ఎవరైన అత్యవసర పనులకు,ఫంక్షన్లకు వెళ్ళే వారు పోలీసుస్టేషన్లో తమ వివరాలు,పోన్ నెంబర్లు తెలియజేయాలని ఆయన సూచించారు.అదేవిధంగా విలువైన బంగారు ఆభరణాలు,వెండి,డబ్బులు ఇంటిలో పెట్టి వెళ్లరాదని,బ్యాంక్లో బధ్రపరుచుకోగలరని తెలిపారు.చుట్టుప్రక్కల ప్రాంతంలో ఎవరైన అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100 నెంబర్కు సమాచారం ఇవ్వాలని అన్నారు.పోలీసుల సూచనలు,సలహాలు పాటించి ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమేష్ కోరారు.

# సమిష్టి కృషితోనే కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా

### సూర్యాపేట జిల్లాకే వరం ప్రిన్సిపాల్ ఎం నాగు



కోదాడ, మేజర్ న్యూస్ : సమిష్టి కృషితోనే కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు అటానమస్ (స్వయం ప్రతిపత్తి) హోదా లభించిందని ప్రిన్సిపాల్ ఎం నాగు పేర్కొన్నారు. గత ఏడాది న్యాక్ అక్రిడేషన్లో బి ప్లస్ ప్లస్ గ్రేడ్ పొందామన్నారు. దీన్నే స్ఫూర్తిగా తీసుకొని యూజీసీ అధికారులు అటానమస్ హోదా ప్రకటించారన్నారు. ఈ హోదాతో కళాశాలకు కొత్త కోర్సులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పోస్టులు మంజూరవుతాయన్నారు. అటానమస్ హోదా జిల్లాకే గర్వకారణం అన్నారు. రాష్ట్ర విద్యా కమిషనర్ దేవసేనను కలిసి అభినందనలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు వెంటనే న్యాయం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ రూలర్ మేజర్ న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రైతులకు రుణమాఫీ జీవో నెం. 667ను వెంటనే సవరించి రైతులకు న్యాయం చేయాలని ఆల్ ఇండియా కిసాన్ సంఘ్ జాతీయ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో గల అంశాలను సవరించి 2 లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ది చేకూరేటట్లు సవరించాలని కోరారు. ప్రభుత్వ జీవో ప్రకారం రేషన్ కార్డును ఆధారంగా చేయకుండా వారందరికీ ఒకే కుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒకే వ్యక్తికి రుణమాఫీ వర్తింపు చేస్తే కుటుంబంతో విడిపోయిన వారికి రుణమాఫీ వర్తించదన్నారు. అర్హులైన వారందరికి రుణమాఫీ వర్తింపచేయాలన్నారు.

# ఉచిత ధ్యాన్య శిక్షణ, వైద్య శిభిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే



మిర్యాలగూడ రూరల్ మేజర్ న్యూస్ః మంగళవారం నాడు పట్టణ ంలోని ఎఆర్సి గార్డెన్స్ నందు హార్ట్ ఫుల్ నెస్ సంస్థ , శ్రీరామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా మహోత్సవం ఉచిత యోగా ధ్యాన శిక్షణ ఉచిత వైద్య శిభిరం కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచితంగా యోగా, ధ్యాన శిక్షణతో పాటు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి వారి సేవలు అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. అలాగే యోగా, ధ్యానం క్రమం తప్పకుండా చేయడం ద్వారా శారీరకంగానే కాదు మానసికంగా కూడా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని, కావున ప్రతి ఒక్కరు వారి దిన చర్యలో భాగంగా వీటిని సాధన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడిగా పసుపులేటి కృష్ణ



తిరుమలగిరిసాగర్ మేజర్ న్యూస్ః నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా ఫోటోగ్రాఫర్ల నామినేషన్ల కార్యక్రమంలో పసుపులేటి కృష్ణ ప్యానెల్ ఎదురుగా ఒక నామినేషన్ రానందున సాయంత్రం 6 గంటలకు జిల్లా ఎన్నికల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల కమిటీ చైర్మన్గా మర్రి ఎలియాస్, రాష్ట్ర గౌరవ సలహాదారులు పున్న రామకృష్ణ, వేణు మాధవ్ జయరాములు, గుమ్మడవెల్లి శ్రీను, అస్లాం, బయ్యాన్న ఎన్నికల కమిటీ ఆధ్వర్యంల్ల జరిగిన ఎలక్షన్లో నియమితకాల పరిధిలో ఎవరు రానందున ఏకగ్రీవంగా ప్రకటించారు. పసుపులేటి కృష్ణ ప్యానెల్లో అధ్యక్షులుగా పసుపులేటి కృష్ణ ప్రధాన కార్యదర్శిగా గుత్తా మోహన్ రెడ్డి, కోశాధికారిగా మేదర భాస్కర్, నల్గొండ నుండి ఫోటోగ్రాఫర్లు అత్యధికంగా పాల్గొని నామినేషన్ వేశారు. జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీమన్నారయణ, కోశాధికారి సంజీవ్, ప్రతిపాదకులుగా మిర్యాలగూడ అధ్యక్షులు గంధం నాగరాజు, నిడమనూరు అధ్యక్షులు జానయ్య, ఉమ్మడి అనుముల మండల అధ్యక్షులు నడ్డి మల్లేష్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లాలోని మండల అధ్యక్షులు, సభ్యులు, సభ్యత్వం ఉన్న సభ్యులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, విజయలక్ష్మి, మహిళ ఫోటోగ్రాఫర్లు పాల్గొని విజయవంతం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పీడీఎస్ బియ్యం కేసులో వ్యక్తి అరెస్ట్, రిమాండ్

కోదాడ, మేజర్న్యూస్ : పీడీఎస్ బియ్యం కేసులో నిందితుడైన పసుపుల నరసింహారావును చిమిర్యాల క్రాస్ రోడ్డు వద్ద పట్టుకొని కోర్టుకు రిమాండ్ చేసినట్లు రూరల్ ఎస్సై ఎం అనిల్ రెడ్డి పేర్కొన్నారు. వత్సవాయి మండలం లింగాలకు చెందిన పి నరసింహారావు యొక్క షెడ్డులో ఈ నెల 7న 640 బస్తాల పీడీఎస్ బియ్యం గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న పి నరసింహారావును మంగళవారం చిమిర్యాల క్రాస్ రోడ్డు వద్ద పట్టుకొని కోర్టు రిమాండ్కు తరలించినట్లు పేర్కొన్నారు.

### టి.ఎస్.యు.టి.ఎఫ్ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో

# సభ్యత్వ నమోదు కార్యక్రమం



మునుగోడు, మేజర్‌న్యూస్ : టీ.ఎస్.యు.టి.ఎఫ్ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు ప్రారంభించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొంపల్లి, మునుగోడు, కొరటికల్, చీకటిమామిడి, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను యు.టీ.ఎఫ్ సభ్యులుగా నమోదు చేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడు తూ గత నెలలో జరిగిన ఉపాధ్యాయ పదోన్నతులలో చాలామంది ఉపాధ్యాయులకు పదోన్నతులు వచ్చాయని ప్రభుత్వం చొరవ తీసుకునే విధంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఏండ్ల తరబడి మరుగున పడిన పదోన్నతులు ఇప్పించడంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఢిల్లీకి వెళ్లి ఎన్సీఈఆర్టీ వారితో మాట్లాడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో బదిలీలు పదోన్నతులు కల్పించడంలో తనదైన పాత్ర పోషించారన్నారు. అందుకు చాలామంది ఉపాధ్యాయులు బదిలీల ద్వారా పదోన్నతుల ద్వారా లబ్ధి పొందారని వారందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన డి.ఏ బకాయిలను వెంటనే ప్రకటించాలని నూతన పిఆర్సిని వెంటనే అమలు చేయాలని లెఫ్టోవర్ వేకెన్సీ లో మిగిలిన పోస్టులను పదోన్నతుల ద్వారా నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని ఎస్జిటి ఉపాధ్యాయులకు పిపిహెచ్ఎం పోస్టులు 5000 మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెరికి నర్సింహ, సోమగాని సతీష్ కుమార్, కోశాధికారి బిక్క మాల్ల రాములు సీనియర్ నాయకులు ఉయ్యాల యాదయ్య, సంజీవయ్య, సుధాకర్ రెడ్డి, భూతరాజు అంజయ్య, అన్నా మేరీ, విశాల, బాబురావు, కల్లూరు స్వామి, కొంపెల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

# అర్హత గల హెల్పర్లను అంగన్వాడీ టీచర్‌గా నియమించాలి

### దండేంపల్లి సత్తయ్య



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : అర్హత కలిగిన అంగన్వాడి హెల్పర్లకు టీచరుగా పదోన్నతి కల్పించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి కోరారు. మంగళవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి (మహిళా శిశు సంక్షేమ శాఖ) సక్కుబాయికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉండి అంగన్వాడీ హెల్పర్ గా పనిచేస్తూ అనుభవం కలిగిన వారికి పదోన్నతులు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. 60 సంవత్సరాల వయసు కారణంగా రిటైర్మెంట్ అవుతున్నవారు, సూపర్వైజర్‌గా పదోన్నతి పొందిన వారి స్థానాలలో హెల్పర్లకు పదోన్నతులు కల్పించిన తరువాత ఖాళీ పోస్టులు చూపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ నలగొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి సరిత యూనియన్ నాయకులు పి.అనిత, ఏ.ఇందిరా టి.లక్ష్మి, బి.నళిని జి.పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# గోడ పత్రికను ఆవిష్కరణ చెసిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ

### - గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సిద్ధార్థ యోగ విద్యాలయ ఆరోగ్య సదస్సు

### - ఈనెల 21న చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో వంటిల్లె వైద్యాలయం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని మైత్రి అకాడమీ కోచింగ్ సెంటర్లో డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డిచే ఆరోగ్య సదస్సు గోడపత్రికను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఈనాడు ఏ చిన్న రోగం వచ్చినా అల్లోపతి కార్పొరేట్ స్థాయి ప్రైవేట్ హాస్పిటల్స్‌లో పోతున్న వారి సంఖ్య 100కు 100% పెరుగుతుందని ఆధునిక విజ్ఞానం పేరుతో 80% ప్రజలు లక్షలు ఖర్చుపెట్టి పేదరికంలోనికి నెట్టబడుతున్నారని అన్నారు. ఇది అశాస్త్రీయ, అస్థిరమైన పద్ధతని గత కొన్ని దశాబ్దాలుగా సిద్ధార్థ యోగ విద్యాలయం రామచంద్ర ప్రకృతి ఆశ్రమంలో ద్వారా లక్షల మంది పైన లైఫ్ సైన్స్‌ను వాడి ఈనాడు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ముఖ్యంగా ఈనాడు పై సంస్థలచే బిపి షుగర్ థైరాయిడ్ పిసిఒడి అధిక బరువు కిడ్నీ గౌడ్ మానసిక రోగాలు ఎసిడిటీ గ్యాస్ట్రిక్ మలబద్ధకం ఇమ్యూ నిటీ తగ్గిపోవడం గుండె జబ్బులు బ్రెయిన్ స్ట్రోక్ సోరియాసిస్ వట్టిగో (తల తిరుగుడు) లాంటి వ్యాధులపై శాస్త్రీయంగా సుస్థిరంగా నయం చేయబడి నిరూపించబడినవి అన్నారు. కావున ప్రజలు డబ్బిచ్చి జబ్బులను కొనుక్కోకుండా నేచురల్ లైఫ్ సైన్స్ ద్వారా అద్భుతమైన ఫలితా లను తెలుసుకోవాలని ఈ యొక్క నేచురల్ లైఫ్ సైన్స్ ద్వారా తగ్గించుకోవాలంటే మన నల్లగొం డ జిల్లా కేంద్రంలో ఈనెల 21న, ఆదివారం ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం1.30 నిమిషాల వరకు చిన్న వెంక రెడ్డి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించబడుతున్న ఆరోగ్య సదస్సుకు అత్యధిక సంఖ్యలో హాజరై సద్వినియోగపరచుకోగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, పాముల అశోక్ ముదిరాజ్, లోకనబోయిన రమణ ముదిరాజ్, బొమ్మ పాల గిరిబాబు, ముక్కామల నరసింహ, ఎండి అజీజ్ షరీఫ్, కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### మండల ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రజలు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని వీధులను పరిశీలించి పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు సూచించారు. పరిశుభ్రతను పాటించినట్లయితే రోగాల బాలిన పడకుండా కాపాడబడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శర్మ, కారోబార్ శంబయ్య, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, రేణుక, సరిత తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల కరెంటు అని చెప్పి మోసం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : జిల్లా కిసాన్ మోర్చా పిలుపుమేరకు మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కంటే ముందు రెండు లక్షల రైతుల రుణమాఫీ బేషరతుగా ఏక కాలంలో మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త కొత్త షరతులు పెడుతూ రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుంది. దీంతోపాటు ఇప్పటివరకు కూడా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి పెట్టుబడి సాయం అందలేదు. పైగా 24 గంటల కరెంటు అని చెప్పి మోసం చేసింది. దీని నిరసిస్తూ పట్టణంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ కాల బెట్టి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పకీరు రాజేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి అచ్చయ్య, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, బీజేవైఎం అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, కిసాన్ మోర్చా అధ్యక్షులు దొమ్మాట ప్రభాకర్, బీజేవైఎం మండల అధ్యక్షులు గుండ్లపల్లి మధు, బీసీ మోర్చా అధ్యక్షులు మెమోజు నరేష్, సీనియర్ నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి వాల్మీకి అజయ్, సురేష్, ఆలేటి కర్ణ, సుడుగు రాజిరెడ్డి, గంట నరేష్, దొమ్మాట నరేష్, గోపగాని ప్రసాద్, గోపాల ప్రవీణ్, కర్రే శ్యామ్, ప్రవీణ్ చారి పగిడిపల్లి రాము, సుధగాని శివ శివరాత్రి వంశీ, విజయ్, సంధ ప్రవీణ్, బూడిద సన్ని పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. నియోజకవర్గనికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులల్లో గతంలో కొద్ది మందికి పంపిణీ చేయగా మిగిలిన 8మంది లబ్ధి దారులైన దశరథ, ప్రేమలత, జాను, వెంకట్ రెడ్డి, సుభద్ర, అంతయ్య, గాళ్‌రెడ్డిలకు మంగళవారం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.